SALTOC Project
Title: Āndhrasacitra vārapatrika
Imprint: Vijayawada: S. Nageswara Rao
OCLC: 6664526
Volume 73, number 54 (Sep 5, 1980)
TOC Supplied by: University of Texas Libraries

# ఆంధ్రసచిత్రవారపత్రిక

5-9-80
90 పైసలు



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]
శుక్రవారం : 5-9-'80
రవుద్రినామ సం. శ్రావణ బ. ఏకాదశి
సంపుటము 73 : సంచిక 54
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 49-40
ఆరు మాసాల చందా రు. 24-70
విడి ప్రతి వెల 90 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయువాడ–520 003

## పట్టిన కలం ప్రక్కన పెట్టని

# కథక చక్రవర్తి కొడవటిగంటి

తెలుగులో కథల సామ్రాజ్యాన్ని ముకుటంలేని చక్రవర్తిగా ఏళ్ళ యేళ్ళ పరిపాలించిన "చందమామ" కుటుంబరావుగారు పదవి విరమణ చేశారు. పట్టిన కలం ప్రక్కన పెట్టని రచయిత కొడవటిగంటి డెబ్బై ఒక్కయేళ్ళకే ఆగస్టు 17వ అంతిమశ్వాస తీసుకున్నారు. ఆర్భాటంలేని కథాకథన శైలితో వస్తువుకి సిద్ధాంతానికి కథలలో ప్రాధాన్యత యివ్వవలెనన్న ఆదేశ సూత్రాలను పాటించిన కుటుంబరావుగారిని ఆధునికరచయితల కుటుంబాలు నాలుగైదు తరాలుగా పెద్ద దిక్కుగా భావిస్తుంటూ వస్తున్నాయి!

'జర్నలిస్టు' అంటే 'జీనరలిస్టు' అన్నమాట— అనే వారట ఆయన. ఆంధ్రపత్రిక వీక్లీ డైలీలో పని చేసిన సీనియర్ జర్నలిస్టు కొడవటిగంటి వారి 'కలానికి' అటూ యిటూ కూడా "వాడి"—వ్యాసాలు రాసి చర్చలు లేవదియ్యడంలో ఆయనదొక ఒరవడి —మార్క్సిస్టు సిద్ధాంత అధ్యయనంలో అందె వేసిన చెయ్యి—

"కథల కర్మాగారంగా" ఆయన్ని మిత్రులు, అభిమానులు చెప్పుకుని మురిసిపోయే వాళ్ళు. పట్టుమని పదివేలకే రసినా 'తార' అన్న నవలకి రాష్ట్ర సాహిత్యఅకాడమీ అవార్డు అందుకుని ఆయనతో అవార్డుకి ఒక విలువను అందించారు. 'చదువు' జీవితం, ఉద్యోగం అన్నవి ఆయన నవలల పేర్లు. ఆయన మూడు రంగాలను అన్వేషించి, శోధించి, రచనలు చేశారు. 'ఫిజిక్సు'ని తెలుగులో 'అరటిపండు' వలచి అందించినట్లు రాసి, "పాప్యులర్ సైన్సు" రచనలకి 'ఒరవడి' అంటున యీ బహుముఖ ప్రజ్ఞాశాలి ప్రభావం తెలుగులో పఠనం రానుకునే వాళ్ళందరికీ ఏదో ఒక దశలో అనుసరణీయయోగ్యమైన వరదాగా తోచి ఉంటుంది.

ముప్పై ఏళ్ళనాటి "ఆంధ్రజ్యోతి" మాస పత్రికలో కాటేజి ఆయన రాసిన కథలు యిప్పటికీ నాకా, జ్ఞాపకంవుండి పోయాయి! డిటెక్టివ్ రచనలు, సినిమా రివ్యూలు కూడా నేను చేయగలనంటూ టి.వి.శంకరన్ [వి.వి.ఫెంటర్‌లాగ] నాటిస్వతంత్రలో ఆయన చేసిన రచనలు కూడా సాహిత్య విలువలు గలవిగా అభిమానులు అందుకున్నారు.

తెనాలి [1909] లో పుట్టి విజయనగరంలో మ కాలేజీలో చదువుకుని, మద్రాసు వెంటేసిన కుటుంబ రావుగార్ని తెలియకుండా, చదవకుండా తెలుగులో రచన చేసే వాళ్ళు ఎక్కువలేకుండా లెక్కలు చేస్తే పుట్టుకొస్తారు అవస్థలనడతాం! శ్రీ కొడవటిగంటికుటుంబ



రావుగారు మనోవిశ్లేషణ ప్రాధాన్యత గల కథలను రాస్తూ, మధ్యతరగతి ప్రజల మనోభావాలకు అద్దం పట్టడమేగాక యీ "జాతి"ని జాగృతం చేయడానికి నిరంతరం తన కథలలో తపించిన సాహిత్య వీరుడు!

అంత రాసినా కూడా యీ "కథక భీష్ముడు"కి కీర్తి కండూతి ఉండవలసినంతలేదు. సినిమాతారలు క్రీడారంగ తారలుపోయినప్పుడు ఒక్కసారి అంటూంటాము వాళ్ళ ఆస్తిపాస్తులు, అంతులేనన్ని ఉన్నాయి.— లెక్క పెట్టలేం అని. అట్లాగా కుటుంబరావు గారి ఆస్తి, ఆయన "రచనల" కోశాగారంలో ఎంత ఆస్తి ఉందో తెలియదు. అంత "కథైశ్వర్యాన్ని" తరువాతి తరాలవారికి వదిలేసి వెళ్ళిపోయాడాయన. ఆయన భవ్యతీకరంగాలేని లోటును కుటుంబ సభ్యులతోపాటు 'తెలుగు అక్షరాస్యులంతా' పంచుకుంటున్నారు.

(వీ రా జీ)

## విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
నటి సింపుల్ కపాడియా
[ఫోటో : జగమోహన్]

కథలు :

| | |
|---|---|
| భయం | ... 12 |
| ఏం చదువులో ! | ... 38 |
| బురఖా | ... 45 |
| అక్కయ్య వలపో | ... 52 |

సీరియల్ కథలు :

| | |
|---|---|
| జీవిత గమ్యం | ... 7 |
| మువ్వల మురళి | ... 20 |

వ్యాసాలు, శీర్షికలు :

లోకంపోకడ, ఉత్తరాలు—6, ఫిలాక్టని డైరీ—10, వారఫలం—14, ప్రశ్నావళి—16, సినిమా—26, బొమ్మలమహా భారతం — 27, సామాన్యుని పణుగుడు, ధర్మపథం — 50, హైదరాబాద్ నోట్ బుక్—58.